బతుకమ్మ

31 మార్చి 2026 మంగళవారం

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీఓ



రుద్రూర్, బతుకమ్మ :రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామంలో గల ఇందిరా నగర్ అంగన్ వాడీ కేంద్రాన్ని సోమవారం ఎంపిఓ అరవింద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు పట్టికను పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రానికి సరఫరా అయ్యే పాలు, గుడ్లు తదితర సరుకుల వివరాల గురించి అంగన్ వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట సూపర్ వైజర్ శ్రీలత, అంగన్ వాడీ టీచర్ రత్న కుమారి తదితరులు ఉన్నారు.

## ధర్మోరాలో చలివేంద్రం ప్రారంభం



మోర్తాడ్, బతుకమ్మ :వేసవికాలం కావడంతో ప్రయాణికులకు స్థానిక గ్రామ ప్రజలకు చల్లని నీరు అందుబాటులో ఉంచే విధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ధర్మోరా గ్రామ సర్పంచ్ మానస లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మిట్టపల్లి దేవేందర్, అనిల్, పిల్లి మహేష్, ఆప్కా మహేష్, నరేష్, రఘు, రాజు, సతీష్ పాల్గొన్నారు.

## సంప్రదాయ వంటకాలు భుజించాలి



మోర్తాడ్, బతుకమ్మ :సంప్రదాయ వంటకాలను వదిలేసి తక్షణ ఆహారం పిజ్జా, బర్గర్, ఫాస్ట్ ఫుడ్, ఫ్రైడ్ రైస్ తదితర ఆహార పదార్థాలు తినడం వల్ల అనేక వ్యాధులు సోకే అవకాశం ఉందని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పెద్ది సంతోష్ కుమార్ అన్నారు. మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ (ఆహార పండగను) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మ వంట ఉండగా బయట ఆహారం దండగని, సాంప్రదాయ ఆహారంలోనే ఎన్నో కార్బోహైడ్రేషన్, మాంసకృతులు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు ఉంటాయని, వండిన ఆహారమే తినాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షహీద్ భగత్‌సింగ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

### పీడీఎస్‌యు ప్రధాన కార్యదర్శి మున్నా




ఇందల్ వాయి, బతుకమ్మ :అతి చిన్న వయసులో దేశం కోసం ఉరితాడునే ముద్దాడిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను నేటి విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకోవాలని పీడీఎస్ యు ప్రధాన కార్యదర్శి మున్నా తెలిపారు. ఇందల్ వాయి గ్రామంలో షహీద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 95వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పాటలు, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు మండల నాయకులు అరవింద్, లక్ష్మణ్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధరలు పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భారత దేశంలో పెట్రోల్, గ్యాస్, డిజీల్ కొరత లేకుండా ధరలు పెరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి అన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ, ఇరాన్ పై యుద్ధాన్ని ఆపాలని, శాంతి నెలకొ లపాలని అఖిల పక్షం ఆధ్వర్యంలో నెహ్రు చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ వరకు సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, ఊర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా కాశాధికారి భక్త వత్సలం, జిల్లా ఉపాధ్యక్షులు శరత్, వెంకట్రాంరెడ్డి, ప్రవీణ్, సిపిఐ వనమాల కృష్ణ పాల్గొన్నారు.




## ఆయిల్ ఫామ్ గ్రామ రైతులకు శిక్షణ



ఏర్గట్ల, బతుకమ్మ :ఏర్గట్ల మండల ఆయిల్ పామ్ రైతులకు ఉద్యాన శాఖ, ప్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ సంయుక్తంగా వేసవి కాలం పంట నిర్వహణ గురించి సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్కొండ డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మండలంలో 130 ఎకరాల్లో పంట కోతకు వచ్చిందని ఇప్పటివరకు 39 మంది రైతులకు 57 టన్నులకు 11,86,723 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆయిల్ పామ్ పంటలో వేసవిలో తీసుకోవాల్సిన వివిధ జాగ్రత్త లు వాటి గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతిని ధులు, గుమ్మి ర్యాల గడ్డం లింగారెడ్డి, గుండెటీ శేఖర్, కొప్పేల మారుతి రెడ్డి, మండల రైతులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ముగ్గురికి జైలు శిక్ష

### 27 మందికి భారీ జరిమానా



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 30 మందిని అరెస్ట్ చేసినట్టు ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ పి.ప్రసాద్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం శనివారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ వద్ద హాజరుపరిచారు. వీరిలో 27 మందికి ఒకరికి రూ.10,000 చొప్పున 270,000/-జరిమనా విధించారని, ఉగ్గెర బాబయ్య, దొడ్ల భాస్కర్, కొమ్ము శ్రీకాంత్ అనే ముగ్గురికి మాత్రం వారం రోజుల జైలు శిక్ష విధించినట్టు ఆయన పేర్కొన్నారు.

## బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు చేయండి సార్లూ...

### ఆర్టీసీ యాజమాన్యం నీటి సదుపాయం కల్పించాలి



ఇందల్ వాయి, బతుకమ్మ:ఇందల్ వాయి మండల కేంద్రంలోని ఇందల్ వాయి ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రయాణిక ప్రజలు కోరుతున్నారు. ఇందల్ వాయి ఆర్టీసీ బస్టాండ్ ఎన్ హెచ్ 44 హైవే రోడ్డుకి ఆనుకుని ఉండడంతో ప్రయాణ ప్రాంగణం నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. ఆర్టీసీ యాజ మాన్యం ప్రయాణికుల సౌకర్యార్థం ఎండల తీవ్రతలు దృష్టిలో పెట్టుకొని ప్రయాణ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రయా ణిక ప్రజల దాహాన్ని తీర్చాలని వారు కోరుతున్నారు. నిత్యం హైద రాబాద్ నుండి నిజామాబాద్, ఆర్మూర్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్, అలాగే నిజామాబాద్ నుండి ఇందల్ వాయి, ధర్పల్లి, సిరికొండ, భీమ్ గల్ ప్రాంతాలకు ప్రయాణం చేసేవారు అధిక సంఖ్యలో బస్టాండ్ లోకి వస్తుంటారు. దీంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిజామాబాద్ ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రయాణిక ప్రజలు కోరుతున్నారు.

## వడదెబ్బపై ఆరోగ్య చైతన్య వేదిక

## కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ సహకారంతో వడదెబ్బపై ముద్రించిన కరపత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా.బి రాజశ్రీ సోమ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆరోగ్య చైతన్య వేదిక సేవ సంస్థ ఆధ్వర్యంలో వడదెబ్బపై కరపత్రాలు వేయించి అవగాహన కలిగించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అన్ని జాతియ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజారోగ్యంపై ప్రజల్లో స్వచ్చం దంగా అవగాహన కలిగించడం సంతోషించదగ్గ విషయమని, ఇదే స్ఫూ ర్తితో జిల్లాలో ఇంకా అనేక కార్యక్రమాలపై స్వచ్చందంగా అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య చైతన్య వేదిక స్వచ్చంద సేవ సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర కన్వీనర్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, ఆయు ష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకటేష్, నియో జకవర్గ కన్వీనర్లు నిజాంబాద్ రూరల్ వై. శంకర్, నిజామాబాద్ అర్బన్ వి .ప్రవీణ్ రెడ్డి, ఆరోగ్య చైతన్య వేదిక ప్రతినిధులు హెచ్ ఈ ఓ కరిపే రవీందర్, డిహెచ్ఈలు వేణుగోపాల్, సలీం, మనోహర్ పాల్గొన్నారు.

